స్కూల్ బస్సులుండగా ఇప్పటి వరకు సూచించారు.

# కౌంటర్‌లన్నింట్లో దరఖాస్తులు తీసుకుంటాం

## ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ సంచాలకుడు పార్థసారథి

**ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్**

హైదరాబాద్, మే 31 (ఆన్‌లైన్, సిటీ బ్యూరో): మీసేవ(ఈసేవ) కేంద్రాల్లో కుల, ఆదాయ, స్థానిక, ఇతర పత్రాల కోసం కోసం వచ్చేవారి నుంచి ప్రతి కౌంటర్‌లో దరఖాస్తులు తీసుకుంటామని ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ సంచాలకుడు టి.వి.పార్థసారథి వెల్లడించారు. ధ్రువీకరణ పత్రాల కోసం ఈసేవ(మీసేవ) కేంద్రాలకు వెళ్లే ప్రజలకు ఎదురవుతున్న కష్టాలపై 'మీసేవ ఫెయిల్యూర్' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో గురువారం ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు. ప్రతి కేంద్రంలో ఒకటే స్కానర్ ఉన్న మాట వాస్తవమేనని, డాక్యుమెంట్లు స్కానింగ్ చేసేదాకా అభ్యర్థులు ఆగనక్కర్లేదని, దరఖాస్తులు సమర్పించి, టోకెన్ నెంబర్లు తీసుకొని వెళ్లవచ్చని స్పష్టం చేశారు.

- ప్రతి కౌంటర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తాం. ఎలక్ట్రానిక్ క్యూ పద్ధతిలో టోకెన్ నెంబర్ తీసుకొని, నెంబర్ రాగానే దరఖాస్తులు సమర్పించి, వెళ్లిపోవొచ్చు.
- ఇక ముందు అభ్యర్థుల ముందు పత్రాలను స్కానింగ్ చేయం. దరఖాస్తులు ముట్టినట్లుగా రశీదు ఇచ్చి, అభ్యర్థులకు పంపించేస్తాం. ఆ తర్వాత పత్రాలన్నీ స్కానింగ్ చేయడానికి ప్రత్యేకమైన బృందాలను ఈసేవలో వాడుకుంటాం.
- స్కానింగ్ సమయాన్ని తగ్గించడానికి అధిక వేగవంతమైన(హైస్పీడ్) స్కానర్లు అన్ని కేంద్రాలకు తెప్పించి, ఇస్తాం.
- 2012 జనవరి సమీకృత విద్యార్థి ఆర్థిక సర్వే, భూపరిపాలన ప్రధాన కమిషనర్ ద్వారా 32 లక్షల అభ్యర్థులకు సంబంధించిన కుల, ఆదాయ వివరాలను సేకరించాం. ఇందులో 11 లక్షల మంది వివరాలను సేకరించి, 'మీసేవ' స్టేట్ ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్' విధానంలో భద్రపరిచాం. వీరందరికీ కుల, ఆదాయ, నివాస, జనన ధ్రువీకరణ పత్రాలను 15 నిమిషాల్లో ఇస్తాం.
- అన్ని జిల్లాల్లోని మండల రెవెన్యూ కార్యాలయాల్లో ఒక ఆధునికమైన స్కానర్, లేజర్ ప్రింటర్‌తో పాటు యూపీఎస్‌ను ఎస్ఎస్‌డీజీ ప్రాజెక్టు ద్వారా జూన్ నెలాఖరులోగా అందజేస్తాం.
- మండల రెవెన్యూ అధికారికి మీసేవ విధానంలో అదనంగా పడే ఖర్చుల నియంత్రణ కోసం జిల్లాలో ఈ-గౌవ్ సొసైటీని పెట్టాం. ఇందులో నుంచి నిధులను తహసీల్దార్లకు అందిస్తాం.